తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
22 సెప్టెంబర్ 2025
పేజీలు : 8



# పూలను పూజించే "బతుకమ్మ" పుట్టింది ఇక్కడే..

వేములవాడ నుంచి తెలంగాణ వ్యాపితమైన బతుకమ్మ
పూలను పూజించే సంస్కృతికి మూలాలు ఇక్కడే
బతుకమ్మ పండగ నేపథ్యంపై"జనం సాక్షి"ప్రత్యేక కథనం

**రాజన్న సిరిసిల్లబ్యూరో సెప్టెంబర్ 21. (జనంసాక్షి)**

ప్రపంచంలో పువ్వులను పూజించే సంస్కృతి ఒక్క తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడ కనిపించదు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై పెద్ద (సద్దుల బతుకమ్మ) బతుకమ్మతో వేడుకలు ముగుస్తాయి. ప్రపంచానికి పూలను పూజించే సంస్కృతిని పరిచయం చేసిన మూలాలు మన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోనే ఉన్నాయి. బతుకమ్మ పండుగ చారిత్రక నేపథ్యంపై "జనంసాక్షి" ప్రత్యేక కథనం..

**చారిత్రక నేపథ్యం..**

తెలంగాణ ప్రాంతంలోని అనేక భూభాగాలు క్రీస్తు శకం ఏడవ శతాబ్దం నుండి పదవ శతాబ్దం మొదలు వరకు చాళుక్యుల ఏలుబడిలో ఉన్నట్లు చరిత్ర చెబుతున్నది. మొదటి హరికేసరి నుండి మొదలుకొని రెండవ హరి కేసరి దాకా వేములవాడను రాజధానిగా చేసుకుని పరిపాలన సాగించినట్లు చారిత్రక ఆధారాలు అందుబాటులో ఉన్నాయి. పదో శతాబ్దం చివరలో రాజరాజ చోళుడు చాళుక్యులతో జరిగిన యుద్ధంలో విజయం సాధించాడు. గుర్తుగా వేములవాడ రాజరాజేశ్వర ఆలయంలోని బృహదీశ్వరున్ని తంజావూరుకుతరలించుకుపోయారని కథనం ప్రాచుర్యంలో ఉన్నది. బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగం తరలిపోవడం ఇక్కడ ప్రజలను ఎంతో కలచివేసింది. అప్పటి నుంచి బతుకమ్మ యతలను కలబోసుకుంటూ ఆ ప్రదేశంలో పూలను పూజించడంతో ప్రారంభమై "బతుకమ్మ" రూపుదిద్దుకున్నది. శివలింగం తరలించిన ప్రదేశంలో పూలను గుట్టగా పేర్చి పూజించే ఆచారం మొదలైనట్లు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నది. ఇప్పటికీ తంజావూర్ లోని బృహదీశ్వర ఆలయంలో శివలింగం అచ్చంగా భీమేశ్వర ఆలయంలోని శివలింగాన్ని పోలి ఉంటుందని చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు.

అట్ల ప్రారంభమైన పూల పండుగ బతుకమ్మగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించింది. బహుశా యతలను కలబోసుకుంటూ పూలను పూజించే సంస్కృతి ప్రపంచ చరిత్రలోనే అరుదైనదిగా చెప్పవచ్చు. బతుకమ్మ చారిత్రక నేపథ్య వెనుక వెయ్యేళ్ళ చరిత్ర ను, తెలంగాణ సంస్కృతిని పెనవేసుకుని సాగుతున్నది.

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో పూజలు అందుకున్న బతుకమ్మను సద్దుల బతుకమ్మతో నిమజ్జనం చేస్తారు. పండుగ ప్రారంభంలోనే ఆనాటి కష్టాలకు గుర్తుగా " గౌరీదేవి" గౌరమ్మగా పార్వతీదేవి ఈ పండుగలో ప్రత్యేకంగా ఆరాధిస్తారు. అట్లా పూల పండుగ చుట్టు అల్లుకొని అనేక రూపాలుగా పరిణామం చెందుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రాంతంలోని మిగతా 7లో



7

## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దివ్య క్షేత్రం

## గ్రామ గ్రామాన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనంసాక్షి)** గ్రామ గ్రామాన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పితృ అమావాస్య నుండి 7,9 రోజులు బతుకమ్మ వేడుకలను నిర్వహించుకునేందుకు మహిళలు సిద్ధమయ్యారు. ఉదయం వేళనే మార్కెట్ ఏరియాలో గునుక, తంగేడు పువ్వులు,చామంతి, బంతి గడ్డిపువ్వులతో బతుకమ్మలను పేర్చారు. సాయత్రం మహిళలు పలు కూడలిలో బతుకమ్మ ఆటలు ఆడారు.మహిళలు రామా రామా ఉయ్యాలో.. శ్రీరామా చంద్రుడు ఉయ్యాలో అంటూ పాటలు పాడి తమ సమీప ప్రాంతంలోని చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.అనంతరం దగ్గరలోని ఆలయాలకు వెళ్ళి స్వామి వారిని దర్శించుకున్నారు.

## దుర్గాదేవి శరన్నవరాత్రీ ఉత్సవాలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనం సాక్షి):** ప్రజలు శాంతియుత వాతావరణంలో దసరా మరియు దుర్గాదేవి శరన్నవరాత్రీ ఉత్సవాలను జరుపుకోవాలని, భద్రత, బందోబస్తు కొరకే ఆన్లైన్ నమోదు విధానం తప్పనిసరని,నవరాత్రి మండపాల నిర్వహణలో భద్రత, నియమని బంధనలు కచ్చితంగా పాటించాలని, తెలంగాణ రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో నవరాత్రి మండపాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవచ్చుని,లింక్: https://policeportal.tspolice.gov.in జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర ప్రజలు ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకునేలా, పోలీసు బందోబస్తు నిఘా ఉండేలా ప్రతి మండప నిర్వాహకుడు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమాచారం ఆధారంగా పోలీసు శాఖ భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయగలదు. మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు మండపాల పూర్తి బాధ్యత నిర్వహకులదే.ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.నిర్దేశిత సమయానికి శోభాయాత్ర, విగ్రహ నిమర్జనం పూర్తి చేయాలి. మండపాలు ప్రజా రవాణా, ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేయాలి. మండపం స్థలానికి సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి.మండప కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలి.రాత్రి 10 గంటల తరువాత స్పీకర్లు వాడకూడదు. డీజే లు పూర్తిగా నిషేధం.24 గంటల వాలంటీర్ హాజరుగా ఉండాలి.భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయాలి అగ్ని ప్రమాదాల నివారణకు నీటి బకెట్లు ఏర్పాటు చేయాలి. మద్యం సేవించడం, పేకాట, అసభ్య నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు నిషేధం.ప్రతి మండపంలో తనిఖీ పుస్తకం ఉంచాలి.అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనబడితే వెంటనే 100 కు సమాచారం ఇవ్వాలి.దీపాలను ఇసుక బియ్యం పై ఉంచి అగ్ని ప్రమాదాలు



నివారించాలి.ఎలక్ట్రిఫికేషన్ నిపుణులతో చేయించుకోవాలి, షార్ట్ సర్క్యూట్లను నివారించాలి.గాలి వల్ల అగ్ని ప్రమాదం జరగకుండా అలంకరణలో జాగ్రత్తలు తీసుకోవాలి.విగ్రహాల రవాణాలో కరెంటు తీగలకు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మరాదు.
సందేహాలు ఉంటే స్థానిక పోలీసులను లేదా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు.

## నిత్యం మూసి ఉంటున్న ఏటీఎం..

ఏటీఎం సేవలను అందుబాటులోకి తీసుకురావాలి : వినియోగదారులు



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి):** ఏటీఎం సేవలను అందుబాటులోకి తీసుకురావాలని వినియోగదారులు తెలిపారు. పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఆవరణలో గల ఏటీఎం సెంటర్ ను గత కొన్ని రోజులుగా మూసి ఉంచుతున్నారు. మండలంలోని సుమారు 23 గ్రామాల ప్రజలకు మండల కేంద్రంలో కేవలం ఒకే బ్యాంకు, ఒకే ఏటీఎం సెంటర్ అందుబాటులో ఉంది. ఏటీఎం సెంటర్ నిరంతరం మూసి ఉంచడంతో వినియోగదారులు పిట్లం, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో ఉన్న ఏటీఎంల వద్దకు వెళ్లడం జరుగుతుందని, సమయం వృధా అవుతుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటీఎం సెంటర్ అందుబాటులో ఉంచనప్పుడు ఏటీఎం కార్డుల వల్ల ఉపయోగం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఏటీఎం సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# ఇండ్లపైన ప్రమాదకరంగా కరెంట్ తీగలు

## ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు



**జనంసాక్షి.**గంగాధర మండలం:మండలంలోని తాడిజెర్రి గ్రామంలో ఎస్.సి కాలనీలో ఇండ్లపై ఉన్న హైటెన్షన్ కరెంట్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు.వాటిని తొలగిం చాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటున్నారు.ఎస్.సి కాలనీలో ఇండ్ల మధ్యనుండి వెళు తున్న 11కేవి హైటెన్షన్ తీగల లైన్ తొలగించి వేరే మార్గంగుండా లైను వేసే అవకాశమున్నా వేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇండ్లపై ప్రమాదకరంగా ఉన్న కరెంట్ తీగలను తొలగించాలని కోరుతున్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె గ్రామపం చాయతీ పరిధిలో గల శాల పల్లె క్రాస్ రోడ్ వద్ద ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. 1952లో ఆసిఫాబాద్ నుండి శాసనసభకు ఎన్నికై 1971 వరకు ప్రాతినిధ్య వహించారన్నారు. తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగం చేసిన నికార్సైన తెలంగాణ రాజకీయవాది అని పేర్కొన్నారు. చేనేత రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, పెంచి కల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నాగేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు:ఆలయ ప్రధాన అర్చకులు అరవింద్‌సామి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** నేటి నుండి నగర పాలక సంస్థ 19వ డివిజన్ న్యూ మారేడుపాకలోని శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బందుగుల అరవింద్ స్వామి, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండిల్ల రాంచందర్‌లు తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 2వరకు తొమ్మిది రోజులపాటు అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25న గురువారం ఉదయం 10గంటల నుండి గౌరీ కుంకుమార్చన, మహాచం ఢీయాగం, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులై తీర్థప్రసా దాలు స్వీకరించాలని వారు కోరారు. అదే విధంగా మద్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే అమ్మవారికి చీరలు (వస్త్రాలు) సమర్పించే వారు ఆలయ అర్చకులను సంప్రది ంచాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు బండ రమేష్ రెడ్డి, కొమ్ము గట్టయ్య, యాదగిరి మల్లేష్, మండల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిలింగేశ్వర ఆలయాన్ని సందర్శించిన సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 21 జనం సాక్షి.**..సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వర ఆలయాన్ని ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిలింగేశ్వర ఆలయం చాలా మహిమ కలిగిందని మంజీరా తీర ప్రాంతంలో వెలసిన ఈ పుణ్యక్షేత్రంనీ సందర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ప్రాచుర్యములోకి వస్తున్న త్రిలింగేశ్వర ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రెడ్డికి స్వామివారి వస్త్రాలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మల్లికార్జున అప్ప,కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు,సభ్యులు హనుమంత్ రెడ్డి,కృష్ణ స్వామి,దామోదర్ రెడ్డి,రమేష్,రాములు,సిడిసి డైరెక్టర్ పీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ పక్వాడ్ అభియాన్



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్య ంలో సేవ పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగ ంగా ఆదివారం విశ్వకర్మ దేవాలయ ప్రాంత ఆవరణలో స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహిం చారు. యువ మోర్చా అధ్యక్షులు పి.అనిల్ కుమా ర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సేవా పక్వాడ్ అభియాన్‌లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనజిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, సేవా పక్షం రామగుండం అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ నాయకులు మాట్లడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వహయాంలో 90మిలియన్ మరుగు దోడ్లు నిర్మించిన ఘనత మోడీ ప్రభుత్వమన్నారు. అదేవిదంగా స్వచ భారత్‌ను దేశ వ్యాప్తంగా కొనసాగించాలని మంచి సంకల్పంతో ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీను, బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్, లింగంనాయక్, నాయకులు గంధం శంకర్, చెట్టిపల్లి నాగేందర్, దూడపాక కుమార్, ఆకుల అఖిల్ గౌడ్, ధనుష్, దావు రాజిరెడ్డి, నాదేం నర్సన్న, ముత్యాల బాలయ్య, రాజమౌలి, ముదాం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఘనంగా ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి మంథని పట్టణం లోని శ్రీ మహాలక్ష్మి దేవాల యంలో స్వస్తిశ్రీ విశ్వావ సునామ సంవత్సరం ఆశ్వీ యుజ శుద్ధ పాడ్యమి నామ ఈనెల 22 సోమవారం నుండి శరన్నవరాత్రి ఉత్సవ ములు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వ తేది గురువారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించబడతాయి. ప్రారంభం రోజున అమ్మవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, పుణ్యా వాచనము, 7 గంటల 45 నిమిషములకు కలశ స్థాపన, 9 గంటలకు నాద బ్రహ్మ సప్తాహ దీక్ష, ఈనెల 28 ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు చక్రిభజన, 29 సోమవారం రోజున గోపాల కాలువలు, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి 9 గంటలకు భజన, లలిత, దుర్గా జననము, పవళింపు సేవ, ఆశీర్వచనము కార్యక్రమములు నిర్వహి స్తారు. అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ దేవతా స్వరూ పాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు జరపడం ఒక సాంప్రదాయం. అలాగే ఈ నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన వారికి అమ్మవారు సచ్చిదాన ందాన్ని ప్రసాదిస్తుంది. ఈ సమయంలో మనసు నిగ్రహించుకొని దృష్టిని అంతర్ముఖం చేస్తే మనిషి ఆత్మ జ్ఞాన సంపన్నుడిగా మారుతాడని శాస్త్రాల్లో చెప్పబడింది. కోరికలతో నిండిన మనసే దుఃఖానికి కారణం. అలాగే అజ్ఞానానికి మూలం దాని నుండి బయటపడడానికి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని మనసారా కొలిస్తే మానవులు ఆత్మ జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతారు.

### మంథని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నవరాత్రి వైభవం

మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రుల్లో ముత్తైదువలు అమ్మవారికి ఓడినించుకోవడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉత్సవాల్లోని దసరా పండుగ చివరి రోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతి వాడలోను ఉట్టి కట్టి ఉట్టిని పగలగొడతారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ఎక్కాహం ( నిరంతర ) సామూహిక భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. అలాగే తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## రాజన్న ఆలయంలో నేటి నుండి శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనంసాక్షి)**వేములవాడ శ్రీ రాజరా జేశ్వర స్వామి వారి ఆలయంలో నేటి నుండి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారి ఆర్జిత సేవలు, నిత్య కళ్యాణ ములు,మహా లింగార్చన, శ్రీ సత్యనారా యణ వ్రతములు,ఆకుల పూజలు, పల్లకి సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. అభిషేకములు,అన్నపూజలు సమ యాను కులముగా జరుగుతా యన్నారు. అక్టోబర్ 1 బుధవారము మహార్ణవమి సందర్భంగా అమ్మవారి తెప్పోత్సవము,2 గురువారము విజయ దశమి (దసరా) అంబారి సేవ శమీ పూజల క్రమంలో రెండు రోజులు పెద్ద సేవ టికెట్లను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# ఎంబిబిఎస్లో సీటు సాధించిన మెల్లకుంట తండా విద్యార్థి



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 21 జనం సాక్షి.**..మారుమూల తండా వ్యవసాయ కుటుంబానికి చెందిన కోర్ర కళ్యాణ్ అనే విద్యార్థి ఎంబిబిఎస్ సీటు సాధించడంతో పలువురు తండావాసులు,ప్రజా ప్రతినిధులు అభినందించారు. మండలంలోని మెల్లకుంట తండాకు చెందిన కొర్ర గోవిందు రుక్మిణిల కుమారుడు కళ్యాణ్ ఆల్ ఇండియా నీట్లో 1,38,000 ర్యాంకు సాధించారు.స్టేట్లో 2300 ర్యాంకు సాధించడంతో మండలవాసులు,ప్రజా ప్రతినిధు లు,నాయకులు అభినందించారు.సిద్దిపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ రావడంతో మెల్లకుంట తండాలో వెలసిన విద్య కుస్మమ తండా విద్యార్థులకు ఆదర్శమని కోర్ర కళ్యాణ్ను వారి తల్లిదండ్రులు సైతం అభినందించారు.ఇలాగే మండలంలో ప్రతి ఒక్క విద్యార్థి కళ్యాణ్ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అంటున్నారు.

# రాజ్ కుమార్‌కు ఘనంగా సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షు లుగా నియమితులైన తోట రాజ్ కుమార్ ను ఆదివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు కొలిపాక శంకర్, పల్లె నారాయణ, ఎలబోయిన రామ్మూర్తి, అనేవేన దేవేందర్, మట్ట శంకర్, బొడ్డుపెల్లి సదయ్య, నాగేష్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ప్రారంభమై 100 సంవత్సరాలు

**తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి.**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21(జనంసాక్షి):**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంలో ఉన్నామని తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఆదివారం రోజున అయోధ్యపురి మండలం గణేష్ నగర్ బస్తీ విజయదశమి ఉత్సవం కరీంనగర్ లోని అతిథి బాంకెట్ హాల్లో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆదరణీయ బూర్ల దక్షిణా మూర్తి జీ మాట్లాడుతూ, సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా సంఘం ప్రారంభించి పెద్ద పెద్ద నగరంలో 50 శాఖల వరకు విస్తరించి దేశంలో అన్ని ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగిన 15 సంవత్సరాల తరువాత మాధవరావు సదాశివ గోల్వాల్కర్ తర్వాత బాధ్యతలతో దేశంలోని అన్ని జిల్లాల స్థాయి వరకు సంఘ శాఖలు విస్తరించాయన్నారు. అందరినీ ఏకీకృతం చేయడమే లక్ష సాధనగా ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ వివరిస్తూ హిందువులకు సంస్కృతి, సంస్కారాలు తెలియజేసేలా ప్రోగ్రాములు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పౌరుడు దేశ బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవస రం ఉందన్నారు. అనంతరం అందరికీ "షమ్మీ బంగారం" అందించి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ ఉత్సవములో మాననీయ జిల్లా సంఘచాలక్ సీఏ నిరంజనా చారి తో పాటు ఘనవేష ధారి 56 స్వయం సేవకులు, మాతలు, బాలలు, దాదాపు145 మంది పాల్గొన్నారు.

# దసరా సెలవులలో ప్రైవేటు పాఠాలు చెప్పవద్దు

## టీజీవీపీ బోధన్ డివిజన్ అధ్యక్షులు నగేష్



**బోధన్, సెప్టెంబర్ 21 ( జనంసాక్షి ) :** ప్రభుత్వం నిర్దేశించిన దసరా సెలవులలో ప్రైవేటు పాఠశాల, కళాశాలలో ప్రత్యేక తరగతులను నిర్వహించవద్దని తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నగేష్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం లోని అన్ని పాఠశాలలకు ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు విద్యాశాఖ అధికారులు దసరా సెలవులు ప్రకటించారని, 13 రోజుల సెలవుల అనంతరం అక్టోబరు 4న బడులు పునఃప్రారంభమవుతాయన్నారు. అలాగే జూనియర్ కళాశాలలకు ఈ నెల 28 నుంచి అక్టోబరు 5 వరకు ఎనిమిది రోజుల దసరా సెలవులు ప్రకటిం చారాన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోధన్ పట్టణంలోని విద్యాసంస్థలు దసరా హాలిడేస్ డిక్లేర్ చేయాలని అదేవిధంగా స్టడీ క్లాసులని, అదనపు క్లాసులని విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేయకూ డదన్నారు. ఇలా ప్రైవేట్ పాఠశాలలు దసరా హాలిడేస్ లో అదనపు క్లాస్లులు నిర్వహిస్తే వారిపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. నిబం ధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ పాఠశాల, కళాశాలల ఎదుట ధర్నా నిర్వహించడంతో పాటు గుర్తింపు రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, పీరాజీ, ఈర్బా, కిరణ్ త దితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన నిరుపేద గిరిజన యువతి

ఎడపల్లి, సెప్టెంబర్ 21 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన యువతి నెనావత్ దివ్య ఎంబిబిఎస్ సీటు సాధించింది. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన కుటుంబం అయినప్పటికీ మొక్కవోని దీక్షతో నీట్ లో మంచి ర్యాంకు సాధించడంతో గద్వాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. తండ్రి నెనావత్ అశోక్ మరణించినప్పటికీ అకుంఠిత దీక్షతో పట్టుదలతో చదివి డాక్టర్ సీటు సాధించిన నెనావత్ దివ్యను ప్రతీ ఒక్కరూ అభినందించడంతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శబరిమల అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర



**ముస్తాబాద్ సెప్టెంబర్ 21 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రము నుండి శబరిమల కు కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర.రాజు గురుస్వామి దారిచూపగ శభరీ కొండ కు నడుస్తున్నదీక్షస్వాములు.లోకకల్యాణము,సనాతన ధర్మ పరిరక్షణ ద్యేయం.32 రోజులు. 40 మంది.800 కిలోమీటర్లు.వర్షం, చీకటి,ఎండ,ఈదురు గాలులు, పరిమిత ఆహారం, చెప్పులు లేని నడక, కంకర, తారు,మట్టి రోడ్లు, వేగంగా వెళ్లే వాహనాలు, అడుగు తీసి అడుగేస్తే వచ్చే అలసట,వయసు మీద పడ్డ వెనుకడుగు వేయని మనసు,గుండెల్లో కొలువైన దేవుడిని చూడాలన్న తపన, సూదుర ప్రాంతం అయినా లెక్కచేయకుండా గురుస్వామి వెంట నడుస్తున్న శిష్యులు,ఎవరిని ఎప్పుడు పలుకరించిన స్వామియే శరణం అయ్యప్ప అనే మాట తప్పు మరొక మాట వినిపించడం లేదు. 1400 కిలోమీటర్లు మొత్తం కాలినడకన వారు చెప్పులు వేసుకోకుండా నడవాలి. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామీ వారిని తనివి తీరా దర్శించుకోవాలి.లోక కళ్యాణ ము రెండే లక్ష్యాలు. తెలంగాణలో ఉన్న దక్షిణ కాశీకి నెలవైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఉన్నా ముస్తాబాద్ లో కొలువువై ఉన్న శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప దేవాలయం నుంచి శాంతి స్వరుపులు శ్రీ రాజు గురుస్వామితో ఇద్దరు సేవకులతో కలిసి 40 మంది అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమల కొండకు మహా పాదయాత్ర చేస్తున్నారు. సాయంత్రం ఆలయంలో అయ్యప్ప దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు చేసి శబరిమల కు మహా పాదయాత్ర మొదలు పెట్టారు.ఇప్పటి వరకు 800 కిలోమీటర్లు నడిశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు దాటి తమిళనాడులో ప్రవేశించారు. 32 రోజులు గడిసి పోయాయి. మరో 20 రోజుల్లో శభరీ కొండ కు వెళ్లి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొనున్నారు.మహా పాదయాత్రలో పాల్గొంటున్న వారు. నడుస్తున్న వారు వీరే, నారాయణ గురు స్వామి, సిద్దిపేట, డాకూరి నాగరాజ్ స్వామి , చీటి జితేందర్ రావు,అధ్యక్షులు , నర్సింగరావు,గురుస్వామి. సత్యము గురుస్వామి,దుబ్బాక. జనగామ శరత్ రావు, మాజీ ఎంపీపీ. దావతి పండరి,పోతుగల్, మెరుగు అంజాగౌడ్, నామపూర్, కాల్వ బాలాజీ, ముస్తాబాద్, వెంకన్న జుకంటి,సిద్దిపేట. సడిమేల ఎల్లం, మోర్రయిపల్లిమాదవనేనిఆనందరావు,అచ్చుమాయిపల్లినారాయణస్వామి,ఎల్లారెడ్డిపేట్, రాచమడుగు వెంకన్న,ముస్తాబాద్ జుకంటి వెంకట కిషన్. అరుట్ల మహేష్ రెడ్డి. ఉప్పల కృష్ణ.చీటి వేణురావు. పులి నర్సింలు. కృష్ణమూర్తి. అన్నమయ్య శ్రీను. కదిరే స్వామిగౌడ్ జింక తిరుపతి,మద్దికుంట, తిరుపతిరావు,ఆల్వాల్ సికింద్రాబాద్. పుట్ట మల్లేశం,పోతుగల్ రాజు,హైదరాబాద్ బొప్ప వెంకటరమణ,గూడెం ఎర్రుపల రాజు,ఎల్లారెడ్డిపేట . కంపెల్లి శ్రీనివాస్(కన్నె స్వామీ)చిన్నచికోడ్.రామచంద్రం,ఇలంతకుంట రమేష్ రెడ్డి. ఈరని రాజు ,మద్దికుంట వంశీకృష్ణ (కన్నె స్వామి) చిన్న బోనాల.మెంట్ల రాజిరెడ్డి (డీసీఎం డ్రైవర్). నామాపూర్ పుట్ట దేవరాజ్ .లింగాల జనార్ధన్ రెడ్డి .రాఘవేంద్ర నాయుడు.శాంతి స్వరూపులు శ్రీ శ్రీ శ్రీ రాజు గురు స్వామి,ముస్తాబాద్ అయ్యప్ప దేవాలయం పాదయాత్ర సారధి కొనసాగుతుంది

# ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 21 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంతో పటు వివిధ గ్రామాలలో మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నం బతుకమ్మ పండగ. భాద్ర ప్రద మాసం అమావాస్య నుంచి ప్రారంభం అయ్యే ఈ సంబురాలు తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారు. ప్రకృతితో మమేకమై ఈ పండగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపు కుంటారు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చు, బంతి, చామంతి.. వంటి రంగు రంగుల పువ్వులను బతుకమ్మగా పేర్చి మహిళలంతా ఒక చోటకు చేరి ఆటపాటలతో సందడి చేస్తారు.నేడు ఆదివారం నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు మొదలుకానున్నాయి ఇలా ఒక రోజు నిద్ర చేసిన పువ్వులతో బతుకమ్మ . అందుకనే కొన్ని ప్రాంతాల్లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ అని . కొన్ని ప్రాంతాలలో తిన్న తర్వాత బతుకమ్మను పిలుస్తారట.తొలిరోజున పేర్చిన బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ. ఈరోజున తులసి దళాలు,నువ్వులు, పల్లీలు,బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ ఆట పూర్తి అయ్యాక తర్వాత ఈ ప్రసాదాన్ని ఒకరికొకరు వాయనం ఇచ్చి పుచ్చుకోడవంతో మొదటి రోజు బతుకమ్మ పూర్తి అవుతుంది.తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందంగా ముస్తాబవుతారు. మందా రం, గుమ్మడి, గునుగు, బంతి, చామంతి, సీతమ్మ జడలు వంటి రకరకాల అందమైన పువ్వులతో బతుకమ్మలను పేర్చి.. దేవుని పూజ గదిలో ఉంచి ముందుగా పూజ చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం వాటిని ఊరిలో ఒక చోటకు చేర్చి ఆడిపాడి బతుకమ్మకి స్వాగతం చెబుతారు. ఇలా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ సంబురాలు ఘనంగా మొదలవుతాయి.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

**మంథని, (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు తల్లి ప్రేమలత ఇటీవల మరణించగా ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసం లో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట యువ నాయకులు పుట్ట శ్రీహర్ష తదితరులు ఉన్నారు.



# డయాలసిస్ పేషెంట్లకు బియ్యం పంపిణీ



**గోదావరిఖని, జనంసాక్షి :**యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, మాజీ కార్పొరే టర్, ప్రముఖ న్యాయవాది పెద్దల్లి తేజస్వి ప్రకాష్ జన్మదిన పురస్కరించుకొని జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని డయాలసిస్ పేషెంట్లకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది, తర్వాత విటల్ నగర్ లోని అమ్మ పరివార్ ఆశ్రమంలో అనాధలకు అన్నదానం చేయడం జరిగింది, ఈ సందర్భంగాతేజస్వి ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో పేద ప్రజలకు ఆపదలో ఉన్న వారికి అన్ని వర్గాల వారు, తమ శుభకార్యముల సందర్భంగా సహాయాన్ని అందించి మానవత్వం చాటుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మద్దెల రాజేష్ యాసల శేఖర్ మార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు చేసిన ధర్నాకు దిగి వచ్చిన ప్రభుత్వం

# వాసిరెడ్డి సీతారామయ్య

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి కార్మికులు చేసిన ధర్నాకు బయపడి రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు రావాల్సిన ఆర్థిక లాభాలు వెల్లడిస్తారని ఒక ప్రకటనలో గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు, సింగరేణి లో ధర్నా విజయవంతం చేసి లాభాల్లో వాటా సాధించుకుంటున్న కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 21(జనంసాక్షి) : గర్రెపల్లి మోడల్ స్కూల్లో శనివారం, బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే విద్యార్థినులు,ఉపాధ్యాయునీలు రకరకాల పువ్వులు సేకరించి బతుకమ్మలు పేర్చారు. అనంతరం ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్, గౌరమ్మ పూజ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. బతుకమ్మ" అంటే "జీవితాన్ని ఆహ్వానించు" అని అర్థం. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ, ముఖ్యంగా స్త్రీలచే జరుపుకోబడుతుంది. ఈ పండుగలో పార్వతి దేవి (గౌరీదేవి)ని పూజిస్తారు అని చెప్పారు. ప్రిన్సిపాల్,ఉపాధ్యాయురాళ్లు విద్యార్థినులు కలిసి బతుకమ్మ ఆడారు. విద్యార్థులు తమ ఆట పాటలతో అందరిని అలరించారు.

## ఎంబీబీఎస్ సీటుకు ఎంపికైన,ఆటో డ్రైవర్ కుమారుడు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 21(జనంసాక్షి) : మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుమారుడు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. గ్రామానికి చెందిన పను గట్ల. శేఖర్ గౌడ్ కుమారుడు అవినాష్ గౌడ్ రామగుండం వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించడంతో గ్రామస్తులు అభినందించారు .అవినాష్ నాలుగవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాత హై స్కూల్, కరీంనగర్ లో ఇంటర్మీడియట్ ట్రినిటీ కాలేజీ పెద్దపల్లి లో చదివి 461 స్కోర్ తో నీటిలో సీటు సాధించారు. రాష్ట్రస్థాయిలో 1485 సాధించి బిసి క్యాటగిరిలో 2708 స్థానంలో నిలిచారు. ఆల్ ఇండియా ర్యాంకు లక్ష సాధించి రామగుండం వైద్య కళాశాలలో సీటు పొందారు. ఎంబిబిఎస్ లో సీటు సాధించడంతో అవినాష్ ను తల్లిదండ్రుల తోపాటు పలువురు అభినందించారు.

## పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 21(జనం సాక్షి) : పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోం దని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, సుల్తానాబాద్ ఆధ్వర్యం లో మండలంలోని కదంబాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రకాష్ రావు ప్రారంభించారు. గ్రామంలోని రైతులకు చెందిన వివిధ పశువులను పరీక్షించిన పశువైద్యాధికారి రఘుపతి రెడ్డి అవసరమైన టీకాలు వేసి మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అప్పాల తిరుమల, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి యన్. మనోహర్, సూపర్ వైజర్ ప్రేమ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాధిక్, గోపాల మిత్ర సూపర్ వైజర్ జానీ, మల్లెత్తుల తిరుపతి, ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ముద్దసాని సురేష్ రెడ్డి, బండి రాజకుమార్, కోడం రవి, గోస్కుల కొమురయ్య, ఉప్పుల మల్లయ్య, లక్ష్మయ్య, గోస్కుల ఐలయ్య, రాజయ్య రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) : పారిశ్రామిక ప్రాంతంలో తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను ప్రతిభించే విధంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి వాడలో ప్రధాన కూడళ్లలో బతుకమ్మ సంబరాలు జరిగాయి. కాలనిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, హనుమాన్ ఆలయం, శివాలయం, పోతన కాలని, పెంచికల్‌పేట్, సిద్ధివినాయకనగర్, ఓల్డ్‌పోస్ట్, మురళీచౌక్, సంతోషినగర్, జయశంకర్‌నగర్‌లో మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో రంగు రంగుల పూవులతో పేర్చిన బతుకమ్మలను ఒకే చోట పెట్టి మహిళలు బతుకమ్మ పాటలతోపాటు కొలాటాలు ఆడుతూ సంబురాలు జరుపుకున్నారు. వాడ వాడల్లో మహిళలు, చిన్నారులు బతుకమ్మ సంబురాలు చేసుకోవడంతో పట్టణములో కోలహలంగా మారింది.



## మండలంలో అంబరానంటిన పూల పండుగ సంబరాలు

### ఆనందోత్సాల మధ్య ఆడి పాడిన మహిళ లోకం

సుల్తానాబాద్,సెప్టెంబర్ 21(జనంసాక్షి) : తెలంగాణ ఆడపడుచుల పవిత్ర పూల పండుగ (బతుకమ్మ వేడుకలు)మండలంలో అంబరాన్ని అంటాయి.భారత దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రం లోనే ప్రకృతిలో లభించే పూలనే దేవతగా కొలిచే అత్యంత పవిత్రమైన పండుగ బతుకమ్మ వేడుక ఆదివారం బతుకమ్మ వేడుక లు మండలంలోని ప్రతి గ్రామంలో కన్నుల పండుగగా యావత్ మహిళ లోకం నిర్వహించారు. ఉదయం నుండి మార్కెట్లో గునుగు, తంగేడు పూలు, పట్టు కుచ్చులు, బంతిపూలు, చామంతి పూలు, గులాబీలు, కలువ పూలు, తోపాటు మహిళలు పసుపు కుంకుమ గా భావిస్తున్న గుమ్మడి పూలను కొనుగోలు చేపట్టారు. మార్కెట్లో విక్రయదారులు పూల రేట్లు ఒకేసారి ఆకాశానికి ఎత్తేశారు ఒక్క గుమ్మడి పువ్వు 20 రూపాయలకు విక్రయించారు. పట్టు కుచ్చులు బంతి చామంతి లతోపాటు ఇతర పూల రేట్లు విపరీతంగా పెంచారు. బతుకమ్మ సందర్భంగా తమ గృహాలను అందంగా అలంకరించి నూతన వస్త్రాలను ధరించి బతుకమ్మలను పెద్ద బతుకమ్మ, చిన్న బతుకమ్మలను అందంగా పేర్చారు. తొమ్మిది రోజులు తీరొక్కా పేర్లతో పిలిచే బతుకమ్మ వేడుకను మహిళలు, యువతులు, చిన్నారులు, చప్పట్లు చరుస్తూ కోలాటాలు ఆడుతూ దేవాలయాలు దుర్గామాత మండపాల వద్ద ముఖ్య కూడలిలలో ఒకచోట పేర్చి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలైన పాటలను పాడుతూ వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజులు వివిధ రకాల పిండి వంటలతో బతుకమ్మ వేడుక ముగిసిన అనంతరం ఒకరికి ఒకరు వాయినాలు అందించుకుంటూ



ఆనందోత్సవాల మధ్య పండుగను నిర్వహిస్తారు. తొమ్మిదో రోజు పోటాపోటీగా పెద్ద బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటలు ఆడిన అనంతరం స్థానిక చెరువులు కుంటలలో నిమజ్జనం చేపట్టి మహిళలు పసుపు కుంకుమలతో వాయినాలు అందించుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ బతుకమ్మ పండుగ సందర్భంగా తొమ్మిది రోజులు మున్సిపల్ పరిధిలో కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాల అలంకరణ సీరియల్ బల్బ్ ఏర్పాటు చేసి కాలనీలలో బతుకమ్మలు ఆడే స్థలాలను శుభ్రపరిచారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు బతుకమ్మలు ఆడే ప్రదేశాలను శుభ్రపరచి విద్యుత్ దీపాల అలంకరణ చేపట్టారు.సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి లు ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.

## వాడ వాడల ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



వేములవాడ (జనంసాక్షి):వాడవాడల ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నం బతుకమ్మ పండగ భాద్ర ప్రద మాసం అమావాస్య నుంచి ప్రారంభం అయ్యే ఈ సంబురాలు తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారు. ప్రకృతితో మమేకమై ఈ పండగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపు కుంటారు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చు, బంతి, చామంతి, వంటి రంగు రంగుల పువ్వులను బతుకమ్మగా పేర్చి .. మహిళలంతా ఒక చోటకు చేరి ఆటపాటలతో సందడి చేసారు. ఆదివారం నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి.బతుకమ్మ అంటే బతుకు అంటే తెలుగులో జీవితం అని అర్థం. అమ్మ అంటే తల్లి అని అర్థం. దీనినే బతుకమ్మ అని అంటారు. అంటే.. జీవితమంతా సంతోషకరంగా సాగిపోవాలనేది ఈ బతుకమ్మ పండుగ ఆంతర్యం. భాద్రప్రద అమావాస్య ని తెలంగాణలో పెత్ర అమావాస్య అంటారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు, యువత పెద్ద ఎత్తున కూడలి వద్దకు వచ్చి బతుకమ్మలు పెట్టి ఆడి పాడారు.

## లో ఓల్టేజ్ సమస్యను తీర్చండి



నిజాంసాగర్ సెప్టెంబర్ 21 (జనంసాక్షి) నిజాం సాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో కొత్త ప్లాట్ లకు సరఫరా అయ్యే విద్యుత్తులో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామ ప్రజలు వాపోయారు. ఎన్నోసార్లు విద్యుత్తు శాఖ వారికి తెలియజేసినప్పటికీ స్పందన కరువైందని గ్రామస్తులు అంటున్నారు. లో వోల్టేజ్ సమస్య ను తీర్చాలని విద్యుత్ శాఖ సిబ్బందికి, జిల్లా కలెక్టర్ కు కూడా వినతి పత్రం అందించిన ఎలాంటి ప్రయోజనం లేదని తెలిపారు. ప్రస్తుతం 25 వాట్స్ విద్యుత్తునియంత్రికా ద్వారా సరఫరా కొనసాగుతున్నప్పటికీ ఉదయం పూట హెవీ లోడ్ వల్ల లో వోల్టేజ్ ఏర్పడి గ్రామపంచాయతీ సింగిల్ ఫేస్ మోటర్లు, ఇళ్లలోని మోటార్లు తరచూ కాలిపోవడం జరుగుతుందని అన్నారు. తద్వారా కాలనీలో నీటి ఎద్దడి ఏర్పడుతుందని అన్నారు. ఇంకో 25 వాట్స్ విద్యుత్తు నియంత్రికను ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్యపై భర్త ఫిర్యాదు



ఆర్మూర్, సెప్టెంబర్ 21 ( జనంసాక్షి) :వివాహేతర సంబంధాలే కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంది.ఇదే ఘటన ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుతో చర్చనీయంగా మారింది. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం. .ఆర్మూర్ పట్టణానికి చెందిన బారడ్ శివకు మార్ కు ఒకే కులానికి ఆర్మూర్ ప్రాం తానికి చెందిన అంకితతో గత 8 సంవత్స రాల క్రితం ప్రేమ వివాహం జరిగింది.వీరికి ఇద్దరు పిల్ల లు ఉన్నారు.భార్య అంకిత భర్తను మోసగిస్తూ ఇద్దరి వ్యక్తులతో వివాహేతర సంబంధం పెట్టుకుంది.గతంలో ఇదే విషయంపై ఆరా తీయగా తన తప్పేమీ లేదంటూ బుకాయించి ఒక యువకుడిని జైల్లోకి పంపి కటకటాల పాలు చేసింది.శనివారం ప్రైవేట్ జాబ్ విధులు నిర్వహించి ఇంటికి వచ్చి చూడగా ఇంటి బీరువాలో ఏదు తులాల బంగారం, 60 తులాల వెండి,రెండు లక్షల ఆపై నగదు,భూమి స్థల పత్రాలు ఎత్తుకె ళ్లింది.ఈ విషయమై మామను ప్రశ్నిస్తే చంపేస్తానంటూ బాధిస్తున్ని బెదిరిం పులకు గురి చేస్తున్నాడు.ఇద్దరు పిల్లలకు,తనకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## బీసీల ఆత్మగౌరవ ప్రతీక కొండ లక్ష్మణ్ బాపూజీ

ఆర్మూర్, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుక సందర్భంగా ఆదివారం బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన కృషి ఎనలేనిదన్నారు. బీసీల ఆత్మగౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ అంటూ కొనియాడారు. ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు,పెద్దలు,ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ బోధనలు సమస్త మానవాళికి మార్గదర్శకత్వం

## మొహమ్మద్ (స) కేవలం ముస్లింల దైవ ప్రవక్త కాదు, సమస్త మానవాళి కోసం వచ్చిన దైవ ప్రవక్త..

## జమాత్ ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్..




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21 (జనంసాక్షి):**

జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రవక్త మొహమ్మద్ (స) జన్మదిన మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ప్రముఖ హొటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్, మహమ్మద్ ఫక్రుద్దీన్ జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సెక్రెటరీ షోహెబ్ అహ్మద్ ఖాన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హైరుద్దీన్ లతో కలిసి ఈ సందర్భంగా జమాత్ ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్ మాట్లాడుతూ... దైవ ప్రవక్త మహమ్మద్( స) బోధనలు సమస్త మానవాళికి మార్గదర్శకత్వం, మొహమ్మద్ (స) కేవలం ముస్లింల దైవ ప్రవక్త కాదు వారు సమస్త మానవాళి కోసం వచ్చిన చిట్టచివరి దైవ ప్రవక్త వారి బోధనల ద్వారా ఒక ఉత్తమ సమాజాన్ని నెలకొల్పే అవకాశం ఉందని జమాతే ఇస్లామీ హింద్ భావిస్తుందని ఇదే ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ శాఖ వారు కుల మతాలకు అతీతంగా ఒక మాసం వరకు ఉద్యమాన్ని కొనసాగించారు. ఉద్యమంలో గురుద్వారా లో, సాయిబాబా మందిరంలో కుల సంఘాలు విద్యావంతుల సమావేశాలు రాజకీయ పార్టీల ముఖ్యులతో కలిసి ప్రవక్త మొహమ్మద్( స) బోధనలను తెలిపారు. సర్కస్ గ్రౌండ్లో సెప్టెంబర్ 19, 20, 21, మూడు రోజుల ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఈ మూడు రోజుల్లో కుల మతాలకు అతీతంగా దరిదాపు 25 వేల మంది సందర్శకులు పాల్గొనడం జరిగిందని, 21వ తేదీన గొప్ప బహిరంగ సభను నిర్వహించడం జరిగిందని జమాతే ఇస్లామీ హింద్ మానవసేవే మాధవసేవ గా భావిస్తుందని, ఏ సమయంలో మానవులు బాధలు ఉంటే వారిని ఆదుకొనడానికి తన వంతు కృషిని చేస్తుంది జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు ఆసుపత్రులు వడ్డీ రహిత సొసైటీలో ఇలాంటి మొదలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజరుద్దీన్, మహమ్మద్ ఫక్రుద్దీన్ జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సెక్రెటరీ షోహెబ్ అహ్మద్ ఖాన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హైరుద్దీన్ పాల్గొన్నారు.



# 23న జరిగే ధర్నాలను జయప్రదం చేయండి..

**గోదావరిఖని, జనంసాక్షి :**

స్థానిక శ్రామిక భవన్ లో సిఐటియూ అనుబంధ పెద్దపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు తుంగపిండి మల్లేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సిఐటియు అనేక సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే సహజ మరణానికి లక్ష నుండి రెండు లక్షలకు, ప్రమాదంలో మరణించిన వారికి ఆరు లక్షల నుంచి పది లక్షల వరకు నష్ట పరిహారం పెంచుకోవడం జరిగిందంటే అది సిఐటియు పోరాట ఫలితమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇంతకుముందు సంక్షేమ పథకాలు నేరుగా ప్రభుత్వమే కార్మికులకు, కార్మిక కుటుంబాలకు చెల్లించేదని అన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఆ బాధ్యతను అప్పజెప్పడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు భవననిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 23వ తేదీన లేబర్ అధికారుల కార్యాలయాల ముందు, మరియు జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం జయప్రదానికి పెద్దపెల్లి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు కార్మిక అధికారుల కార్యాలయాల ముందు, జిల్లా కలెక్టరేట్ ల ముందు జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయగలరని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుంగపిండి మల్లేష్, వేల్పుల కుమారస్వామి, నాయకులు ఎస్. రవీందర్, గుండు కనకయ్య, సారిగొమ్ముల మధు, పి. అంజయ్య, సత్యం, విజయలక్ష్మి, శంకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక ఎన్ సి సి జాతీయ తలసైనిక్ క్యాంపును పూర్తిచేసిన పాల్సన్ రాజ్..

**గోదావరిఖని, జనంసాక్షి :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో బీకాం సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి పాల్సన్ రాజ్ ఎన్సిసి విభాగంలోని జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైన తల్సైనిక్ క్యాంపు 2025 ను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. 9వ బెటాలియన్ కరీంనగర్లో క్యారెట్ గా ఉన్న పాల్సన్ నిజాంబాద్ గ్రూపు స్థాయిలో ఈ క్యాంపు కి ఎంపికైన ఏకైక విద్యార్థి కావడం గమనార్హం. ఈ క్యాంపు లో భాగంగా 12 రోజులు న్యూఢిల్లీ లోని డిజి ఎన్సిసి ఆధ్వర్యంలో ఫైరింగ్ విభాగంలో క్యాంపు ని విజయవంతంగా పూర్తి చేసి కళాశాలకు విచ్చేసిన సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, ఎన్సిసి అధికారి బి. తిరుపతి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



## రక్తదానం చేసే వారికి గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ




ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాల కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (జనం సాక్షి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన మురికి రాజు మానవత దృక్పథంతో స్పందించి రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సర్వేల ప్రకారం ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండెచప్పుడు క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి అని తెలియజేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, మానవతదృక్పథంతో స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానం పైన ఉన్న అపోహలను విడనాడాలని సూచించారు.

## గుండెపోటుతో మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి అండా..



**ఆర్మూర్ సెప్టెంబర్ 21 ( జనంసాక్షి):**

ఆర్మూర్ డివిజన్ పరిధిలోని బాల్కొండ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ విధి నిర్వహణలో అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన ధనుంజయ్ బాల్య మిత్రుడి కుటుంబానికి పూర్వపు మిత్ర బృందం అండగా నిలిచారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ ఉన్నత పాఠశాలలో 1998- 99 పదవ తరగతి వరకు చదివిన ధనుంజయ్ గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. కాగా ఆదివారం మృతి చెందిన బాల్య మిత్రుడు ధనుంజయ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు రూ. 50వేల నగదు,క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బాల్య పూర్వపు మిత్రులు ఇట్టేడి మోహన్ రెడ్డి,మూడ అశోక్,రాస భూమేశ్వర్,వేల్పుల లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ పూట నిరుపేద చెల్లి కనీళ్ళు తుడిచిన నీడ సంస్థ..

**గోదావరిఖని, జనంసాక్షి :** మంచాన పడి నడుముకు పుండ్లు ఐనా ఉమా భర్త కి ఎయిర్ బెడ్, చికిత్స కి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మన 100 రూపాయలు సమాజం కోసం గ్రూప్ సభ్యులు గంగ నగర్ కి చెందిన సతీష్ కి భార్య ఉమ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న సతీష్ కు గత ఐదు సంవత్సరాల క్రితం లారీ ఆక్సిడెంట్ లో నడుము కింది భాగం చచ్చు బడిపోయింది. దీంతో మంచానికి పరిమితం అయ్యారు. కనీసం సతీష్ పడుకోవడానికి పరుపు కూడా లేదు. దీంతో నేలపై పడుకుంటున్నాడు. ఎక్కువ కాలం పడుకొని ఉండేసరికి నడుముకు ఇన్ఫెక్షన్ తో చర్మాన్ని మొత్తం నడుము కింది భాగంలో తీసేయడం జరిగింది. దీంతో తీవ్ర శారీరక, మానసిక వేదనకు గురవుతున్న వీరు నీడ కి తెలపడం తో మన వంద రూపాయలు సమాజం కోసం గ్రూప్ నుండి ఎయిర్ బెడ్ కొనియడం జరిగింది. అలాగే



అతని చికిత్సకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ నిరంతరం పడుకొని ఉండటం వల్ల సతీష్ బాడీ మొత్తం ఇన్ఫెక్షన్ అయిందని కనీసం మనం చూడలేని పరిస్థితిలో అతని బాడిలో చర్మం తీసివేయడం జరిగిందని. డాక్టర్ ల సూచనతో ఎయిర్ బెడ్, చికిత్స ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు.. బతుకమ్మ పండుగ పూట ఒక ఆడపిల్ల కన్నీళ్లు తుడిచిన నీడ మనవంద రూపాయిలు సమాజం కోసం గ్రూప్ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఉమ కుటుంబానికి తప్పకుండా అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎక్కడ ఎలాంటి దీనగాథ లు, నిసహాయ స్థితిలో ఉన్నవారు కనిపిస్తే నీడను సంప్రదిస్తే తప్పకుండా మా వంతు సాయం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో నీడ సభ్యులు బెండె నాగభూషణం గౌడ్ , రావుల శ్రీనివాస్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న

# శ్రీ మహాశక్తి దివ్య క్షేత్రం..

**సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరగనున్న నవరాత్రోత్సవాలు..**

**ఉత్సవాలలో పాల్గొననున్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..**

**శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల కోసం శరవేగంగా ముస్తాబవుతున్న మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం పై ప్రత్యేక కథనం..**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 20 (జనంసాక్షి):**

దసరా నవరాత్రి ఉత్సవాలకు సమయం ఆసన్నమైంది. కరీంనగర్ లో కొలువుదీరిన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల వేడుకలకోసం ఏర్పాట్లు శరవేగంగాజరుగుతున్నాయి. ఆలయంతో పాటు దేవాలయ పరిసరాల వీధులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 22 నుండి ప్రారంభమవుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు అక్టోబర్ 2వతేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు.

**భక్తులకు కొంగుబంగారం.. కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు**

శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు, ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులు, నవరాత్రి సమయంలో అమ్మవారిని దర్శిస్తే సర్వ శుభాలను, ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం, ఈ నవరాత్రి రోజులలో శ్రీ మహాశక్తి దేవాలయం ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా దేవాలయంలో అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఇప్పటికే మొదలయ్యాయి. వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 రోజుల కోసం నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ, తరిస్తున్నారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం ఇక్కడికి వచ్చే భక్తులలో ఉంది. అందుకే దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఏ రోజు ఏ అవతారంలో, ఏ అలంకరణలో దర్శనమివ్వనున్నారంటే ..**

22వ తేదీ, సోమవారం శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం – ఉదయం 8 గం.లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పూజ, స్వస్తి పుణ్యహవాచనం, గణపతి పూజ, మాతృకపూజ, నాంది, ఆంకురారోపణము, అఖండ దీపారాధనము, సర్వతోబద్రమండలం, అమ్మవారికి ప్రతిరోజు చతుషష్టి ఉపచారపూజ, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం, 23తేదీ, మంగళవారం శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారంఉదయం 8 గం.లకు శ్రీ గాయత్రీ దేవి పూజ – అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ. ఉదయం 9 గంటలకు సౌందర్యలహరి, కనకధారా స్తోత్ర పారాయణం, సాయంత్రం 6 గం.లకు లింగార్చన.24 తేదీ, బుధవారం, శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం ఉదయం 8 గం.లకు శ్రీ అన్నపూర్ణాదేవి పూజ , అమ్మవారికి శాకాంబరీ అలంకరణ.సాయంత్రం 6 గం.లకు 108 రకాల నైవేద్యాల సమర్పణ, 25తేదీ, గురువారం ఉదయం 8 గంటలకు శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ ) పూజ, అమ్మవారికి పండ్లతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహా దుర్గా అమ్మవారికి పుష్పాభిషేకము. 26తేదీ, శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ మహాలక్ష్మి దేవి (స్కంద మాత) పూజ, రూపాయల(కరెన్సీ) తోఅలంకరణ. సాయంత్రం 6 గం.లకు సామూహిక కుంకుమ పూజలు , తామర పువ్వులతో లక్ష్మి సహస్ర నామార్చన. 27తేదీ శనివారం ఉదయం 8 గంటలకు శ్రీ లలితాదేవి (కాత్యాయని) పూజ, అమ్మవారికి గాజులతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు లలితాసహస్రనామ పారాయణం, 28తేదీ ఆదివారం శ్రీ మహా చండీ దేవి – (కాళరాత్రి) పూజ, అమ్మవారికి సూర్య ప్రభ అలంకరణ..సాయంత్రం 6 గం.లకు విష్ణు సహస్ర నామ పారాయణం, 28వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మూలా నక్షత్రం. శ్రీ సరస్వతి దేవి (మహాగౌరీ) పూజ, అమ్మవారికి పూలతోఅలంకరణ, విద్యార్థులచే సరస్వతి పూజ పుస్తక పూజ , సాయంత్రం 6 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు. 30 వతేదీ మంగళ వారం ఉదయం 8 గంటలకు శ్రీ దుర్గా దేవి (సిద్ధి రాత్రి) పూజ, (దుర్గాష్టమి) అమ్మ వారికి రత్నాలు, దీపాలతో అలంకరణ, సాయంత్రం 6 గంటలకు అమ్మవారి పల్లకి సేవ, శ్రీ రతన్ కుమార్ శిష్య బృందం చే శాస్త్రీయ ఆలయ నృత్యాలు.

అక్టోబర్ 1వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవీపూజ, (మహార్నవమి), రుద్ర సహిత చండీ హెూమము.

సాయంత్రం 7 గంటలకు మహిషాసుర సంహారం,

2వ తేదీ ఉదయం 8 శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ,(విజయదశమి), శమీ పూజ, ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు ప్రారంభం. అలాగే నవరాత్రి రోజులలో ప్రతిరోజు రాత్రి 7 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బ్ర.శ్రీ. డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే " అమ్మవారి అవతార వైభవం"ప్రవచనం , రాత్రి 9 గంటలకు అమ్మవారి సన్నిధానంలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు. నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి దర్శనం సర్వ కష్ట నివారణం, మహాపుణ్యాదాయకం అయినందున సమస్త హిందూ బంధువులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# పూలవనంగా మారిన కుర్మపల్లి

○ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు

○ బతుకమ్మ పాటలు, ఆడబిడ్డల కోలాటాలతో సందడిని సంతరించుకున్న కుర్మపల్లి

**హుజురాబాద్, సెప్టెంబర్ 21 (జనం సాక్షి) :**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఆడబిడ్డలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యాయి. మహిళల భక్తిశ్రద్ధల పూజలతో బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా హుజరాబాద్ మండలం చెల్పూర్ శివారులోని కుర్మపల్లి గ్రామం పూలవణాన్ని సంతరించుకుంది. కుర్మపల్లిలో చిన్నారులతో మొదలుకొని మహిళలంతా బతుకమ్మ ఆటపాటలతో, కోలాట నృత్యాలతో గ్రామంలో తెలంగాణ సంస్కృతి ఉట్టి పడింది. తీరొక్క రంగురంగుల పూలు, గునుగుతో ఎంతో అందంగా బతుకమ్మలను పేర్చి, పిల్లల నుంచి మొదలుకొని మహిళల వరకు అందరూ సంతోషంగా జరుపుకుంటున్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండగలో తొలి రోజు ఉత్సవాన్ని 'ఎంగిలి పువ్వు' లేదా చిన్న బతుకమ్మను మహిళలు ఎంతో సంబురంగా జరుపుకున్నారు. మహిళలకు ఎంతో ఇష్టమైన, ఆనందాన్ని ఇచ్చే బతుకమ్మ వేడుకలతో కుర్మపల్లెలో పండుగ వాతావరణం కనిపించింది.



# పూలను పూజించే"బతుకమ్మ" పుట్టింది ఇక్కడే..



అతి పెద్ద ఆడపడుచుల పండుగై కొనసాగుతోంది.

**వేములవాడ ప్రత్యేకం..**

సద్దుల బతుకమ్మ పండుగ విషయంలో వేములవాడకు ప్రత్యేకత కొనసాగుతూ వస్తున్నది. ఇక్కడ రెండు రోజుల ముందుగానే సద్దుల బతుకమ్మ జరుగుతుంది. ఈ ప్రాంతంలోని ఆడపడుచులు ఇక్కడ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మెట్టినింట్లో సద్దుల బతుకమ్మ వేడుకకు హాజరయ్యేలా ఈ ఆచారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

అక్కడ ఆలస్యంగా..

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం లో బతుకమ్మ పండుగ విషయంలో విభిన్న సంప్రదాయం కొనసాగుతోంది . సుమారు 100 సంవత్సరాల క్రితం రుద్రంగి గడి కి సంబంధించి చేన్నమనేని వెంకట నరసింహారావు హయాం లో సుమారు 90 గ్రామాలకు ఆయన ప్రాతినిధ్యం ఉండేదని గ్రామస్తులు చెబుతుంటారు. కొన్ని కారణాలు ఇప్పటికీ ఆ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఆలస్యంగా జరుగుతూ వస్తుంది. దసరా పండుగ ముగిసిన మరుసటి రోజు సద్దుల బతుకమ్మ జరుగుతుంది. ఒక్కోసారి 11 ,15,20 రోజులు పట్టవొచ్చని గ్రామస్తులు తెలిపారు. దసరా మరుసటిరోజ సద్దుల బతుకమ్మ ఆయా గ్రామాల పరిధిలో ఇప్పటికి జరుగుతుంది.

ప్రజల జీవితంలో భాగమైన బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగల్లా పండుగ ఇవాళ ప్రపంచంలోనే అరుదైన సంస్కృతిగా ప్రాచుర్యంలో ఉన్నది. ప్రకృతి అందించిన రకరకాల పూలతో ప్రజలు తమ దుఃఖపు కలబోతలో పేర్చిన .యతలే బతుకమ్మ పండుగ.

# కలెక్టర్ పై నిరాధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## జిల్లా టీజ్యాక్ అధ్యక్షుడు బొంకూరి శంకర్

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్పై నిరాధారమైన ఆరోపణలు చేయడానికి జిల్లా టీజ్యాక్ చైర్మన్ బొంకూరి శంకర్ తీవ్రంగా ఖండిరచారు.రామగుండం లోని ఒక ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు వారి సొసైటీకి 10 గుంటల భూమి కేటాయించడానికి జిల్లా సంక్షేమ అధికారి ద్వారా కలెక్టర్ డబ్బులు అడుగుతున్నారని ఆరోపించడాన్ని టీజ్యాక్ చైర్మన్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడు ప్రజా సమస్యలు విద్యా ఉద్యోగాలు యువత భవిష్యత్తు వృద్ధుల సంక్షేమం వంటి అనేక అంశాలపై కృషి చేస్తున్నారని, కలెక్టర్ పై అసత్య ప్రచారం చేయడం ఉద్యోగుల మనో ధైర్యం దెబ్బ తీయడమేనని అన్నారు.కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీలలో విద్యార్థులకు తగిన వత్తులు రూపకల్పనకై అన్ని విధాల నిధులు విడుదల చేస్తూ నాణ్యమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, సీనియర్ సిటిజన్ జాకిట్ ప్రకారం కొడుకులు వారి వృద్ధులను తల్లిదండ్రులను సంక్షేమం చూడనట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకుంటూ భరోసా కల్పిస్తున్నారని



అన్నారు.ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు కలెక్టర్ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్విరామంగా శ్రమిస్తున్న కలెక్టర్ పై ఆరోపణలు చేయడం పనిచేసే ఉద్యోగులు మన భావాలకు తీవ్రమైన భంగం కలుగుతుందని దీనిని జేఏసి పక్షాన ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వీర బుచ్చయ్య ,మాధవి ,రవీందర్ ,ప్రభాకర్ ,వాణిశ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహాలకు సరుకులు సరఫరాదారుల బిల్లులు చెల్లించాలి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 21(జనంసాక్షి) :**



రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితి ఏమిటి క్యాటరింగ్, నాన్ వెజ్, కూరగాయలు సరఫరాదారులకు 5 నెలలుగా పెండిరగ్ లో ఉన్న బకాయిలు తక్షణమే చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెద్దపల్లి జిల్లా మాజీ కమిటీ సభ్యుడు, నాన్ వెజ్ సరఫరా దారుడు కొంకటి లింగమూర్తి డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వసతి గృహాల్లో సామాన్లు సరఫరా చేయడానికి కొందరు కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి భార్యా పిల్లలపై ఉన్న బంగారాన్ని కుదువబెట్టి పిల్లల కడుపు నింపుతున్నారని వాపోయారు. సరుకులు సరఫరా చేయడానికి బిల్లులు రాక చేసిన అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అనేక మంది మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని అన్నారు. దసరా పండుగ పూట సరఫరా చేసే కాంట్రాక్టర్ల కుటుంబాలు పస్తులుండే పరిస్థితి నుండి ప్రభుత్వం కాపాడాలని కోరారు. తక్షణమే పెండిరగ్ బిల్లులు ఇవ్వకపోతే దసరా సెలవుల తరవాత సరుకుల సరఫరా నిలిపివేస్తామని ప్రకటించారు.

# గాయత్రీ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పెద్దపల్లి,సెప్టెంబర్ 21(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి జూనియర్,డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ మరియు డిగ్రీ విద్యార్థులు పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలతో పత్రులతో బతుకమ్మలు పేర్చడం జరిగింది. కళాశాల మైదానంలో బతుకమ్మలను పెట్టి నృత్యాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లంకి రజిని శ్రీనివాస్ హాజరై గౌరమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులు ఆడి పాడడం జరిగింది.అల్లెంకి రజని శ్రీనివాస్ బతుకమ్మ పండుగ గురించి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు మన తెలంగాణ ప్రాంతంలో ఒక ప్రత్యేకత ఉందని ధనిక బేధ అని తేడా లేకుండా ఆడబిడ్డలు అందరూ పుట్టింటికి చేరి రంగురంగుల పూలతో అలంకరించి తొమ్మిది రోజులు ఎంతో ఆర్భాటంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ అని మన వారసత్వం సంస్కృతి సాంప్రదాయాలు గుర్తు చేసుకుని ముందుతరాలకు ఈ సాంప్రదాయాలని అందించాలని వారికి తెలియజేసే గొప్ప పండుగ అని పాటలు కోలాటాలతొ పల్లెల నుంచి,పట్నాల వరకు సామూహికంగా జరుపుకొని వన్నెతరగని గొప్ప పండుగను తెలియజేశారు.తదుపరి విద్యార్థులకు బహుమతులు ప్రదానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మరియు రజనీదేవి ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు మహిళా ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.





మహిళా ఉపాధ్యాయురాళ్ళు ప్రత్యేకంగా తయారుచేసిన బతుకమ్మ అందరిని ఆకర్షించింది.

## మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

## వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ శ్రీ శక్తి ప్రెసిడెంట్ అనిత

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (జనంసాక్షి) :**



పెద్దపల్లి మండలం మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపు కున్నారు. వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ శ్రీ శక్తి ప్రెసిడెంట్ అనిత మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మన సాంప్రదాయాలకు విలువ ఇవ్వాలని విద్యార్థులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు జానకి దేవి, లయన్స్ క్లబ్ బాధ్యులు రేకులపల్లి సుష్మ, రజిత పవిత్రన్, వేల్పుల సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

# జూలపల్లి లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

పెద్దవల్లి, సెప్టెంబర్ 21(జనంసాక్షి) :



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ తొలితరం ఉద్యమ నేత శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పద్మశాలీ ముద్దుబిడ్డ బాపూజీ దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేశాడని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి ఊపిరి అందించిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని వదులుకున్న బాపూజీ అన్ని సామాజిక వర్గాలకు ఆదర్శనీయుడన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్ ఏదుల్ల కనకయ్య, రజక సంఘం అధ్యక్షుడు నగునూరి నారాయణ, మాజీ వార్డు సభ్యుడు గంగిపల్లి శ్రీనివాస్, పద్మశాలి సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పుల తిరుపతి, యువత విభాగం గ్రామాధ్యక్షుడు కొండ రవీందర్ నాయకులు అందె మల్లేశం, వెంగళ వెంకటేశం, దారవేని అరుణ్, గంగిపెల్లి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో

# పోషకులకు ఉచిత మెగా వైద్య శిబిరం

పెద్దపల్లి,సెప్టెంబర్ 21(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ మెడికేర్,విరాజ్,శరత్ మాక్స్ విజన్ ఆసుపత్రుల వారిచే నేడు ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు గాయత్రి విదా ్యనికేతన్, అమర్ నగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో గుండె స్కానింగ్ 2డి ఎకో, బిపి, ఇసిజి, షుగర్ పరీక్షలు, కంప్యూటర్ ఆధారిత కంటి పరీక్షలు, దంత పరీక్షలు ఉచితంగా చేయబడును. కావున ఈ సదవకాశాన్ని గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మరియు ఇతరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



